గురువారం
27 మార్చి
2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 119

TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
ఆంధ్రప్రదేశ్
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఎడిటర్ : అనిల్ కుమార్

హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



- ఆనాడు చెప్పిన మాటలను అపార్థం చేసుకున్నారు
- రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలి
- కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు సూచన

# టూరిజం అభివృద్ధి ఎప్పటికీ అవసరమే...

**అమరావతి,అక్షరవిజేత :** టూరిజం అభివృద్ధి గురించి తాను ఆనాడు చెబితే ఎద్దేవా చేశారని, కానీ ఇప్పుడు అంతా గుర్తుకు చేసుకుని, తనవాదనకు బలం చేకూర్చారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను చెప్పిన మాటలను 30 ఏళ్ల తర్వాత తెలంగాణ అసెంబ్లీలో గుర్తు చెయ్యడం సంతోషం అన్నారు. గతంలో ఏ ఇజం లేదు టూరిజం ఒక్కటే అని తాను మాట్లాడితే తీవ్ర విమర్శలు చేశారన్నారు.. కలెక్టర్ల సమావేశంలో ఈ అంశాన్నే ప్రస్తావించారు సీఎం.. టూరిజంపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు..తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలపై ఏపీ కలెక్టర్ల సదస్సులో రెండో రోజు చర్చ జరిగింది.. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో టూరిజంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రస్తావించారు.. ఇప్పుడు సమాజంలో ఏ ఇజం లేదు.. ఉన్నదంతా టూరిజమే అని నాడు చంద్రబాబు అనేవారు అంటూ చెప్పుకొచ్చారు కూనంనేని.. చంద్ర బాబు నాడు ఇజంపై చెప్పిన మాటే నిజం అ... ంగాణ

వివరాలు 2లో

# పంబన్ బ్రిడ్జికి త్వరలో మోడీ ప్రారంభోత్సవం



**చెన్నై,అక్షరవిజేత :** తమిళనాడు లోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడం తో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. ఆధునిక ఇంజనీరింగ్ తో ప్రజ లను, ప్రదేశాలను అనుసంధానిస్తూ వర్టికల్ లిఫ్ట్ విధానంలో భారత్‌తో నిర్మించి తొలి రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం. వేగం, భద్రత, ఆవిష్కరణల కోసం రూపొందించిన బ్రిడ్జి ఇందంటూ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల ఆ ఫోటోలను విడుదల చేశారు. దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళ నాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జి కలుపుతుందని ఆయ న తెలిపారు. ఈ వంతన మధ్యలో భారీ ఓడలు వచ్చినప్పుడు తెరుచుకునేలా ప్రత్యేక గేట్లు కూడా ఏర్పాటు చేశారు. కాగా, కొత్త పంబన్ బ్రిడ్జి ప్రారంభం కాగానే పాత వంతెనపై రాకపోకలు నిలిచిపోనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019 నవంబర్‌లో శంకుస్థాపన చేశారు. 2020 ఫిబ్రవరిలో నిర్మాణం ప్రారంభమైంది. కోవిడ్ కారణంగా జాప్యం చోటచేసుని ఏప్రిల్‌లో ప్రారంభానికి ముస్తాబవుతోంది.

## కొడాలి నానికి అస్వస్థత..
# ఆస్పత్రిలో చేరిక



వివరాలు 2లో

# లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

● స్పీకర్ సభ నడిపే తీరు ఇది కాదు ● మీడియాతో విపక్షనేత రాహుల్



**న్యూఢిల్లీ,అక్షరవిజేత :** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపిం చారు. రాహుల్ గాంధీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 'సభలో ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని స్పీకర్‌ని ఎన్ని సార్లు అభ్యర్థించినా.. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదు. సభను నడిపే పద్ధతి ఇది కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు? నేను మాట్లాడేందుకు లేచి నిలబడడానికి ప్రయత్నించినప్పుడల్లా ఆయన

వివరాలు 2లో



- హోంమంత్రి అనిత వెల్లడి

# పాస్టర్ మృతిపై లోతైన విచారణ

**రాజమండ్రి,అక్షరవిజేత :** పాస్టర్ పగడాల.ప్రవీణ్ మృతిపై లోతైన విచారణ చేయిస్తున్నామని హోం మంత్రి అనిత వెల్లడించారు. డీఎస్పీ స్థాయి పోలీసు అధికారుల కమిటీ విచారణ చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వం పారదర్శకంగా ఈ ఘటనపై దర్యాప్తు చేస్తోందన్నారు. రాజమండ్రిలో పాస్టర్ ప్రవీణ్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహిస్తున్నామని అన్నారు. దీనిని కేవలం

వివరాలు 2లో

# పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధికి చర్యలు

● మొల్తూరు, పెరుగొండ సమస్యలపై దృష్టి
● డిప్యూటి సిఎం ఆదేశాలతో 28న గ్రామసభలు

**అమరావతి,వఅక్షరవిజేత :** గ్రామీణి భివృద్ధి శాఖను ప్రత్యేక స్వీకరించి, అభివృద్ధిపై దృష్టి సారించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పశ్చిమ గోదావరి జిల్లాపై ఇప్పుడు ఫోకస్ పెట్టారు. చిన్నతనంలో పవన్ పెరిగిన ప్రాంతాలైన మొగల్తూరు, పెనుగొండ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇప్పటికే తన పేషీ అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో, మొగల్తూరు, పెనుగొండ గ్రామాల అభివృద్ధికి కోసం ఈ నెల 28న గ్రామ అభివృద్ధి సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 28వ తేదీ ఉదయం మొగల్తూరు, సాయంత్రం పెను గొండల్లో గ్రామలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



పేషి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న అభివృద్ధి సభల్లో గ్రామస్తులు, అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. ఆయా గ్రామాలకు కావల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనపై చర్చించి వాటిపై దృష్టిపెడతారు. అదే సమయంలో అయా

వివరాలు 2లో



వివరాలు 2లో

## ఒడిశా గంజాయి లేడీ డాన్ సంగీతా సాహు అరెస్టు

# దీపం-2 పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : నాదెండ్ల మనోహర్



**అమరావతి,అక్షరవిజేత :** పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచే స్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దీపం-2 పథకంలో భాగంగా తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ మార్చి 31 వరకే అవకాశం ఉందని ఇప్పటి వరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలని ఆహార పౌరసరఫరాల, వినియోగదారుల నాదెండ్ల మనోహర్ సూచించారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీ మేరకు కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. ఇప్పటి వరకు 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్స్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఏపీలో సూపర్ సిక్స్ హామీని కూటమి సర్కార్ నిలబెట్టుకుంటోందన్నారు. ఉచిత సిలిం డర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ చేస్తారని మంత్రి నాదేండ్ల అన్నారు. ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవుతుందన్నారు. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. అయితే వీటిని

వివరాలు 2లో

# కూటమి సర్కార్ మరో కీలక నిర్ణయం

● విశాఖలో లూలూ గ్రూపునకు తిరిగి భూ కేటాయింపు
● ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**అమరావతి,అక్షరవిజేత :** చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం హార్బర్ పార్క్ సమీపంలో లూలూ గ్రూప్‌నకు గతంలో కేటాయించిన 13.83 ఏకరాలను తిరిగి ఆ గ్రూప్‌నకు ప్రభుత్వం కేటాయించింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. విశాఖపట్నంలో లూలూ గ్రూప్ నిర్మించనున్న షాపింగ్ మాల్,

వివరాలు 2లో

## కొడాలి నానికి అస్వస్థత.. ఆస్పత్రిలో చేరిక

**హైదరాబాద్,మార్చి 26:** వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కొడాలి నాని తీవ్ర అస్వస్థతకు గురయ్యారట.. హైదరాబాద్‌లో ఉన్న కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు.. ఛాతిలో నొప్పిరావడంతో.. గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే ఏఐజీ ఆస్పత్రికి తరలించారు.. ప్రస్తుతం ఏఐజీ ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. కొడాలి నాని గ్యాస్ట్రిక్ సమస్యతో ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యారని చెబుతున్నారు ఏఐజీ వైద్యులు.. కాగా, గతంలో గుండె సంబంధిత సమస్యలతో కొడాలి నానిఇబ్బంది పడ్డారు.. దీంతో, ఇప్పుడు గ్యాస్ట్రిక్ సమస్యయేనా..? లేక మళ్లీ గుండెకు సంబంధించిన ఏదైనా ఇబ్బంది జరిగిందా? అనేది తేల్చేందుకు సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉన్న కొడాలి నాని.. గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుస విజయాలు సాధించారు.. వైసీపీ ప్రభుత్వ హయాంలో.. వైఎస్ జగన్ తొలి కేబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.. జగన్ కేబినెట్ 2.0లో ఆయనకు మంత్రి పదవి దక్కలేదు.. ఇక, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో కొడాలి నాని మరోసారి గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగినా ఓటమి పాలైన విషయం విదితమే..

## పాస్టర్ మృతిపై లోతైన విచారణ

(మొదటి పేజీ తరువాయి)

యాక్సిడెంట్‌గా మాత్రమే పరిగణించటం లేదని హోం మంత్రి స్పష్టం చేశారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు జరుగు తోందన్నారు. రాజకీయంగా, మతపరంగా విద్వేషాలు రగిల్చేలా వ్యవహరించొద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోందన్నారు. ప్రమాదవ శాత్తూ ఈ ఘటన జరిగిందా ? ఏమైనా ఇం-టె-న్షన్ ఉందా ? అన్న దానిపైనా విచారణ చేస్తున్నామన్నారు. అనుమానాస్పద మృతిగానే ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామలన్నారు. ఘటనా స్థలికి సమీపంలో కాల్ డేటా రికార్డులు కూడా తీసుకు ంటు-న్నామన్నారు. దర్యాప్తు విషయంలో ఎవరికీ ఎలాంటి అభద్రతా భావన అవసరం లేదని హోం మంత్రి తెలిపారు.

## దీపం-2 పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : నాదెండ్ల మనోహర్

(మొదటి పేజీ తరువాయి)

ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కూడా ఉందని మంత్రి చెప్పారు.

## తిరుమల విద్యాదాన ట్రస్టుకు విరాళం

**తిరుమల,మార్చి 26:** రాజమహేంద్రవరానికి చెందిన తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు, నున్న సరోజినిదేవి దంపతులు తిరుమల శ్రీవేంకటేశ్వర విద్యాదా న ట్రస్టుకు బుధవారం రూ.1,01,11,111 విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకులు మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతలను చైర్మన్, అదనపు ఈవో అభినందించారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు నిండిపోయాయి. ఎంబీసీ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని 64,252 మంది భక్తులు దర్శించుకోగా 25,943 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.68 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

## ప్రేమించాడు... ఆ చిత్రాలతో వేధింపులు.. యువతి ఆత్మహత్యాయత్నం

**అమరావతి:మార్చి 26:** మాయమాటలతో ప్రేమ పేరిట నమ్మించి మోసం చేయడంతో ఓ యువతి మత్తు మందు ఇంజక్షన్ శరీరంలోకి ఎక్కించుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమహేంద్రవరంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ రైతుకు వివాహం జరిగిన 11 ఏళ్ల తరువాత ఆడపిల్ల జన్మించడంతో అల్లారుముద్దుగా పెంచుకున్నారు. ఓ పార్మసీ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతూ ఓ ఆస్పత్రిలో ఫార్మసిస్టుగా పార్ట్‌టైమ్ జాబ్ చేస్తోంది.పని చేసే వద్ద దీపక్ పరిచయమయ్యాడు. మాయ మాటలతో యువతిని ప్రేమలోకి దించి పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఇద్దరు మధ్య మనస్పర్థలు రావడంతో అసభ్య చిత్రాలు బయటపెడుతానని బెదిరించడంతో ఆదివారం మత్తు మందు ఇంజక్షన్ శరీరంలోకి ఎక్కించుకుంది. వెంటనే ఆస్పత్రి సిబ్బంది గమనించి ఆమెకు చికిత్స అందించారు. ప్రస్తుతం యువతి పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దరాయప్తు చేస్తున్నామని ఎఎస్‌పి సుబ్బరాజు, డిఎస్‌పి రమేష్ బాబు తెలిపారు.

## టూరిజం అభివృద్ధి ఎప్పటికీ అవసరమే...

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే కూనంనేని.. అయితే, పత్రికలో వచ్చిన ఆ వార్తను కలెక్టర్ల సదస్సుల్లో టూరిజం అంశంపై మాట్లాడుతూ ప్రస్తావించారు సీఎం చంద్రబాబు.. ఏ ఇజం లేదు అని నేను నాడు అంటే కమ్యూనిస్టులు నాపై విరుచుకుపడ్డారు.. నాపై విమర్శలు చేశారు.. ఇప్పుడు తెలంగాణలో శాసన సభ్యుడు మాట్లాడతూ ఖర్చు లేని ఇజం టూరిజమే అంటూ నేడు స్టేట్‌మెంట్ ఇచ్చారు అని గుర్తుచేశారు.. తాను చెప్పిన మాటలను, తన ఆలోచనలను అర్థం చేసుకోవడానికి 30 ఏళ్లు పట్టింది అంటూ నవ్వుతూ వ్యాఖ్యానించారు.. అయితే, ఇప్పుడు అంత సమయం లేదని.. త్వరగా ప్రాజెక్టులు తెచ్చి.. ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలని సీఎం చంద్రబాబు న్నారు.. రాష్ట్రంలో ఇటు రాయలసీమ నుంచి అటు- ఉత్తరాంధ్ర వరకు టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయన్న చంద్రబాబు.. కలెక్టర్లు జిల్లాల వారీగా టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని.. ఎకనమీ పెరిగి.. ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందన్నారు.. ఎక్కువ ఖర్చు లేకుండా ఉపాధి కల్పించే రంగం టూరిజం అని వ్యాఖ్యానించారు.. ప్రతి జిల్లాలో కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయని వాటికి అనుగుణంగా పనిచేస్తే టూరిజం పెద్ద ఉపాధి మార్గం అవుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి)


గ్రామాల్లో ఉన్న వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చే అర్జీలను సైతం అధికారులు స్వీకరించి వాటి పరిష్కారంపై దృష్టిపెడతారు. తమ గ్రామాలకు సంబంధించి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టారని.. అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారు లకు చెప్పుకునే అవకాశం రావడంతో పెనుగొండ, మొగల్తూరు గ్రామానికి చెందిన ప్రజలు వివిధ సమస్యలను వారి దృష్టికి తీసుకువ చ్చేందుకు సిద్ధమవుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, ఫైర్ ఇంజన్లు, ఇతర మౌలిక వసతుల కల్పన అంశాలపై అధికారులకు విన్నవించేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో పెనుగొండ గ్రామానికి సంబంధించి ఉన్న సమస్యలు అన్నింటిని అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు సభకి హాజరుకావాలని ఇప్పటికే జనసేన నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.. మరోవైపు మొగల్తూరు గ్రామంలో ఎప్పటి నుంచో ఇబ్బందికరంగా ఉన్న డ్రైనేజీ, రహదారుల విస్తరణ వంటి అంశాలతో పాటు- పర్యాటకంగా ప్రాంతంలో అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలపై అధికారులకు విన్నవించేందుకు సిద్ధమవుతున్నారు. వర్షాకాలంలో మురుగునీరు నేరుగా పంట కాలవల్లోకి చేరుతున్న పరిస్థితిపై అక్కడే రైతులకు జరుగుతున్న నష్టాన్ని వివరించేందుకు రైతుల సైతం సిద్ధమవుతున్నారు. ఇంతకాలం సమస్యలు అపరిష్కృతంగా ఉండడానికి కారణాలు ఏంటి, భవిష్యత్తులో ఆయా గ్రామాల్లో చేయబోయే అభివృద్ధి పనులు ఏంటనే అంశాలను మరింత లోతుగా ఆరా తీస్తున్నారు.

## కూటమి సర్కార్ మరో కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

హైపర్ మార్కెట్ల నిర్మాణానికి భూమి కేటాయించాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టం చేసింది. అలాగే ఏపీఐఐసీ ద్వారా లూలూ గ్రూప్‌నకు విశాఖలో భూకేటాయింపులు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అదే విధంగా విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో ఉన్న 13.43 ఎకరాలను ఏపీఐఐసీకి బదలాయించాలని వీఎంఆర్డీఏకు ప్రభుత్వం ఆదేశించింది. విశాఖపట్నం నగరంలో లూలూ గ్రూప్ సంస్థ అంతర్జాతీయ స్థాయి మాల్ నిర్మాణం, పెట్టుబడులకు ఎస్ఐపీబీలో ఆమోదించినట్టు పరిశ్రమల శాఖ ఇప్పటికే వెల్లడించింది. 2017లోనే విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు లూలూ గ్రూప్ ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే 2023లో లూలూ గ్రూప్‌నకు గత ప్రభుత్వం చేసిన భూకేటాయింపులను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. ప్రస్తుతం మళ్లీ షాపింగ్ మాల్‌తోపాటు- హైపర్ మార్కెట్‌ల నిర్మాణం చేసేందుకు లూలూ గ్రూప్ ముందుకు వచ్చింది. ఈ ప్రతిపాదనలను పరిశీలించి భూ కేటాయింపులు చేయాల్సిందిగా ఏపీఐఐసీని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఆదేశించారు.2014లో ఏపీలో టిడీపీ ప్రభుత్వం కొలువు తీరగానే విశాఖపట్నంలో లూలూ గ్రూప్ పెట్టుబడులు పెట్టేందుకు.. నాటి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక గత టీడీపీ ప్రభుత్వం చేసుకున్న పలు ఒప్పందాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. అందులో లూలూ గ్రూప్ సైతం ఉంది. అయితే లూలూ గ్రూప్ తమిళనాడులో తన పెట్టుబడులు పెట్టింది. ఇప్పుడు కూటమి కొలువు దీరడంతో ఈ ఏడాది జనవరిలో సీఎం చంద్రబాబుతో లూలూ గ్రూప్ సంస్థల అధినేత అమరావతిలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు లూలూ కంపెనీ తన ఆసక్తిని కనబరిచింది. దీంతో గతంలో కేటాయించిన భూమిని తిరిగి కేటాయిస్తూ.. కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.విశాఖలో లులూ గ్రూప్ నిర్మించనున్న షాపింగ్ మాల్, హైపర్ మార్కెట్ల నిర్మాణానికి భూమి కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఏపీఐఐసీ ద్వారా లులూ గ్రూప్‌నకు విశాఖలో భూకేటాయింపులు చేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో ఉన్న 13.43 ఎకరాలను ఏపీఐఐసీకి బదలాయించాలని వీఎంఆర్డీఏకు ఆదేశాలు జారీ చేసింది. లులూ గ్రూప్ సంస్థ విశాఖ నగరంలో అంతర్జాతీయ స్థాయి మాల్ నిర్మాణం పెట్టుబడులకు ఎస్ఐపీబీలో ఆమోదించినట్టు- పరిశ్రమల శాఖ వెల్లడించింది. 2023లో లులూ గ్రూప్‌నకు చేసిన భూకేటాయింపులను వైకాపా ప్రభుత్వం రద్దు చేసింది.

## కొత్త జిల్లాలోని అధికారులకు పూర్తిస్థాయి అధికారాలు ఇవ్వాలి : సీఎం చంద్రబాబు



**అమరావతి,మార్చి 26 :** జిల్లాలోని అధికారులతో సంబంధం లేకుండా కొత్త జిల్లాలో అధికారులకు పూర్తిస్థాయి అధికారులు ఇవ్వాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రెండవ రోజు కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆయా జిల్లాలోని అధికారులు స్వేచ్ఛగా వారి విధులను నిర్వహించుకునే అవకాశం కల్పించాలన్నారు. దీనిపై సంబంధించిన ఆదేశాలను హెచ్ఓడీలు రెండు రోజుల్లో జారీ చేయాలని తెలిపారు. కొత్త జిల్లాలలో ఎటువంటి స్టాఫ్ సమస్య లేకుండా స్టాఫ్ రెగ్యులేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పని ఒత్తిడికి తగ్గట్టుగా అధికారులు, సిబ్బందిని కేటాయించాలని వెల్లడించారు. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లోనూ ప్రత్యేకించి కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లలో కనీసం మూడు హోటల్స్ ఉండేలా చూడాలన్నారు. కొత్త జిల్లాల్లో మౌలిక వసతుల కల్పన అంశంపై కూ డా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై రాష్ట్రస్థాయిలో చర్చిస్తున్నామని సీఎం అన్నారు. పేదరిక నిర్మూలనకు సంపదను సృష్టించే టూరిజం తదితర అం శాలకే భవిష్యత్తు అంతా ప్రాధాన్యతనిస్తుందని, భౌతిక వాదమే వస్తుందని అన్నానని.. కాబట్టి తాను చెప్పేదంతా జిల్లా కలెక్టర్లు అందరూ అర్థం చేస్తుకుని క్షేత్ర స్థాయిలో రియల్ టైమ్‌లో అమలుపరిస్తే మంచి ఫలితాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. ఏపీలో ఐదు జోన్‌లు ఉన్నాయన్నారు. జోన్-1 లో విశాఖపట్నం, జోన్-2 లో రాజమండ్రి, జోన్-3 లో రాజదాని అమరావతి, జోన్-4 లో తిరుపతి, జోన్-5 లో అనంతపురం పవర్ హబ్‌లుగా ఉన్నాయని తెలిపారు. ఆ పవర్ హబ్ల ఆధారంగా ఆయా జోన్లలోని అన్ని జిల్లాలను అభివృద్ధి పర్చే విధంగా జిల్లా కలెక్టర్లు జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలుపరిస్తే రాష్ట్ర భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుందని వెల్లడించారు. ప్రతి ఒక్క జోన్‌కు ఒక సీనియర్ అధికారిని ఇన్‌చార్జిగా ఉంచామన్నారు. ప్రతి జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి కూడా ఉన్నారని తెలిపారు. వీరందరూ కలిసి ఆయన జిల్లాలను, ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలో సమగ్రంగా చర్చించి క్షేత్ర స్థాయిలో తగు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారురు. గ్రామాల్లోని వాస్తవ విషయాలను తెలుసుకుని అందుకు తగ్గట్టుగా అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించే విధంగా, గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుని వాటిని రియల్ టైమ్‌లో పరిష్కరించేందుకై వచ్చే మాసం నుంచి సీనియర్ అధికారులు అంతా గ్రామాల్లో మూడు నాలుగు రోజులు ప్యటించాలని ప్రకటించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)


మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలో అది చెప్పనివ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి మోడీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ స్పీకర్ నాకు ఆ అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మైక్ ఇవ్వమంటే స్పీకర్ పారిపోతున్నారని అన్నారు. ఇది సభ నడిపే పద్ధతి కాదని, ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ తనపై అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'మేము ఏం చెప్పాలి అని అనుకుంటున్నామో అది చెప్పాలి కదా.. అందుకు మైక్ ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా కుట్ర జరుగుతోందని.. ప్రధాని కుంభమేళ గురించి మాట్లాడిన రోజు తాను నిరుద్యోగం గురించి మాట్లాడుదాం అనుకుంటే.. అవకాశం ఇవ్వలేదని తెలిపారు. ఈ స్పీకర్ విధానం అర్థం కావడం లేదని.. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ధ్వజమెత్తారు.

## జడ్పీటిసి ఖాళీల భర్తీ తరవాతే ఎన్నిక

### ● కడప జడ్పీటిసి పై హైకోర్టులో పిటిషన్

**అమరావతి,మార్చి 26 :** ఉమ్మడి కడప జిల్లా.. జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక వివాదం ఇప్పుడు హైకోర్టు వరకు చేరింది.. జడ్పీ చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాలంటూ గోపవరం జడ్పీటీసీ జయరాం రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కడప జిల్లాలో ఖాళీగా ఉన్న రెండు జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ నెల 27న జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఖాళీగా ఉన్న 2 స్థానాలకు ఎన్నికలు జరపకుండా చైర్మన్ ఎన్నిక జరపడం వల్ల తాను నష్టపోతున్నట్లు- అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తాను జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలలో పోటీ- చేయనున్నానని.. ఖాళీగా ఉన్న స్థానాలకు ఎన్నికలు జరగకపోవడం వల్ల తనకు నష్టం జరుగుతున్నట్లు- ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఖాళీగా ఉన్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా, జడ్పీ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వడంపై ఆయన సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.. జడ్పీ చైర్మన్ ఎన్నికపై ఎన్నికల సంఘం ఇచ్చిన నోటిఫికేషన్ ను వాయిదా వేయాలని అందులో పేర్కొన్నారు. టీ-డీపీ జడ్పీ చైర్మన్ రేస్ లో లేదని అంటూనే మరో ప్రక్క టీ-డీపీ జడ్పీటీసీ జయరాం రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేయడంపై మరోమారు ఉత్కంఠ నెలకొంది. అయితే, టీడీపీ జడ్పీటీసీ జయరాం రెడ్డి వేసిన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరగనుంది..

## ఆ విమర్శలు ఎవరు చేసినా తప్పే: సాంబశివరావు



**హైదరాబాద్:మార్చి 26:** సభ జరుగుతున్న తీరు చాలా బాధాకరంగా ఉందని సిపిఐ ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అసహనం వ్యక్తం చేశారు. పదో రోజు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసన సభలో కూనంనేని మాట్లాడారు. పొలిటికల్ కామెంట్స్‌కు ఇది వేదిక కాదని, వ్యక్తిగత విమర్శలు ఎవరు చేసినా తప్పే అని, కెటిఆర్ కమిషన్లు అంటూ కామెంట్లు చేయడం కరెక్ట్ కాదు అని కూనంనేని సూచించారు. ప్రభుత్వంలోని పెద్దలు 30 శాతం కమిషన్లు తీసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎలే అనుకుంటున్నారని కెటిఆర్ ఆరోపణలు చేశారు. 20 శాతం కమిషన్లని సచివాలయంలో ధర్నాలు చేస్తున్నారని కెటిఆర్ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

## ఒడిశా గంజాయి లేడీ డాన్ సంగీతా సాహు అరెస్టు



**హైదరాబాద్:మార్చి 26:**గంజాయి రవాణా చేసే వారిపై ప్రభుత్వ యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా ఒడిశా గంజాయి లేడీ డాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణలో ఐదు కేసుల్లో నిందితురాలిగా ఉన్న సంగీతా సాహును అరెస్టు చేయడానికి ప్రత్యేక టీమ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసస్ రెడ్డి ఒడిశాకు పంపించారు. నంద్యాల అంజి రెడ్డి పర్యవేక్షణలో తెలంగాణ నుంచి వేయి కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒడిశాకు కాళీకోట్ వెళ్లిన ఎస్‌టిఎఫ్‌సి పంపిన టీమ్ స్థానిక పోలీసుల సహకారం తీసుకొని సంగీతా సాహును అరెస్టు చేసి తీసుకొచ్చారు. సంగీతా సాహును అరెస్టు చేయడానికి ఒడిశాకు వెళ్లిన టీమ్‌లో ఎస్ఐ సైదులు, హెడ్ కానిస్టేబుల్ కె.శ్రీధర్, కానిస్టేబుళ్లు మహేష్, అరుణ్, మంగలు ఉన్నారు. గంజాయి లేడీ డాన్ సంగీతా సాహును ఒడిశాకు వెళ్లి అరెస్టు చేసి తీసుక వచ్చిన టీమ్‌ను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు. గంజాయి లేడీ డాన్ సంగీతా సాహు ఇన్‌స్ట్రా గ్రామ్‌లో సినీ హీరోయిన్‌లా వీడియోలు పోస్టు చేస్తుంది.గంజాయి వినియోగం ఎక్కడ ఉంటే అక్కడి వెళ్లి గంజాయి వ్యాపారులతో ఒప్పందాలు కుదుర్చుకుంటుంది సంగీతా సాహు అలియాస్ గీతా సాహు. ఒడిశాలోని కుర్థా జిల్లా కాళీకోట్ గ్రామానికి చెందిన సంగీతా సాహు గత నాలుగు సంవత్సరాల నుంచి హోల్‌సేల్ గంజాయి వ్యాపారం లోకి దిగింది. భువనేశ్వర్‌కు దగ్గరగా ఉండడంతో అనేక రాష్ట్రాల గంజాయి వ్యాపారులతో మాట్లాడుతూ వారికి గంజాయిని సరఫరా చేస్తు ఉంటుంది. సంగీతా సాహు గంజాయి లేడీ డాన్ ధూల్‌పేట్‌లో 29 కేజీలు, 11.3 కేజీలు రెండు కేసుల్లో పట్టు బడిన నిందితులకు గంజాయిని సరఫరా చేసింది. ధూల్‌పేట్‌లో శీలాబాయ్, నేహబాయ్, ఇష్కాసింగ్‌తోపాటు మరికొంత మందికి గంజాయిని సరఫరా చేసినట్లు, పట్టుబడిన గంజాయి నిందితులు ఇచ్చిన వాగ్మూలంతో ఆమెపై ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీసులు కేసులు నమోదు చేశారు. సంగీతా సాహు 2022లో గంజాయిని హైదరాబాద్‌కు తీసుక వస్తు రైల్వే పోలీసులకు పట్టుబడింది. ఇటీవల ధూల్ పేట గంజాయి డాన్ అంగూర్ బాయి అరెస్ట్ అయిన విషయం విదితమే.

# ఆదివారం మాకు సెలవు::మీరు కొనసాగించండి

**అక్షర విజేత గోపాలపట్నం::** ఆదివారం జనతా సెలవు అంటె ఆరోజు అందరికీ సెలవు రోజు- విధ్యార్ధులకు ఆటవిడుపు ఉద్యోగులు ఈరోజు ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తారు,ఈ సమాజంలో ఈరోజు కోసం ఎదురు చూసెవాల్లు ఇకొకల్లు ఉన్నారు,ఎవరును కుంటున్నారా!!వాల్లె అక్రమ నిర్మాణదారులు వీల్లు ఆదివారం మాత్రమె అక్రమంగా నిర్మాణాలు చేపడతారు, ఆదివారం ఎపుడొస్తుందా అనిచూస్తారు,మిగతా రోజులు వీల్లకు ఆటవిడుపు,ఆదివారం మాకు సెలవు దినం అటారు జివిఎంసి జోన్ ఎనిమిది ప్లానింగ్ సిబ్బంది, ఆరోజు ఎలాంటి నిర్మాణాలు జరిగినా మాకు సంబంధం లేదు అంటారు, గోపాలపట్నం స్మశానం ఎదురుగా పెట్రోలు బంకు కు ఆనుకుని అక్రమం గా రేకుల షెడ్డు నిర్మాణం జరుగుతుంది,అదీ ఆదివారం మాత్రమె ఆ నిర్మాణం జరుగుతోంది,కారణం ప్లానింగ్ అధికారులు అందరికీ ఆరోజు విశ్రాంతి,ఆ తరువాతయినా ఆ నిర్మాణం జోలికి పోరు,అది మా ధ్రుష్టి కి రాలేదే అంటారు,ఎన్ని పిర్యాదులొచ్చిన




పట్టించుకోరు,ఈ నిర్మాణం మాత్రం ఆదివారం పూట కొనసాగుతూనె ఉంటాది,నేటికి రెండు ఆదివారాలు పనిచేసారు,అయిన జోన్ 8 అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు,ఇదండీ జివిఎంసి జోన్ 8లో ప్లానింగ్ అధికారుల తీరు,పత్రికల్లొ ఎన్ని కదనాలొచ్చిన జోన్ లొ ఎన్ని అక్రమనిర్మాణాలు జరిగిపోతున్నా పట్టించుకున్న పాపాన పోలేదు,జివిఎంసి పరిధిలో జరుగుతున్న అక్రమనిర్మాణాలపై కొరడా జులిపించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం వల్ల జోనల్ పరిదిలొ పలు విధాలుగా చర్చించుకుంటున్నారు,ఇకనైనా అధికారులు వాల్లు తీసుకునె జీతాలకు తగ్గట్టుగా పనిచేయడం ద్వారా విశాఖ నగలపాలక సంస్థకు తగు న్యాయం చేసిన వారవుతారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై వివోఏలు, గ్రామ సంఘం లీడర్లు,

## ప్రకృతి వ్యవసాయ సిబ్బందిలకు అవగాహన సదస్సు.....







వ్యవసాయ శాఖ ఏవో చంద్రశేఖర్.

**అక్షర విజేత కోటనందూరు:** మండలంలో ప్రతి రెవిన్యూ గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు, ప్రజలకు, మహిళలకు, అవగాహన కల్పించి ఉపయోగాలను తెలియపరచాలని, వివొఏలు, గ్రామ సంఘం లీడర్లు, ఎం ఎస్ ఓ బీ లు ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లకు కోటనందూరు మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ అవగాహన బుధవారం కల్పించారు. కాకినాడ జిల్లా, కోటనందూరు మండలంలో మండల మహిళా సమైక్య కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు జరిగినది. మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ తాహిసిల్దార్ పి వి వి సత్యనారాయణ, ఏపీఎం సూర్యకుమారి, ఎన్ ఎం ఎన్ ఎఫ్ ట్రైనర్ అడిగర్ల రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం.టి రామకృష్ణ మాట్లాడుతూమండలంలో ప్రకృతి వ్యవసాయం జరుగుతున్న అల్లిపూడి, కే కొట్టాం, లక్ష్మీదేవి పేట గ్రామాలకు అనుబంధంగా జగన్నాధపురం, ఇందుగుపల్లి, కే ఎ మల్లవరం, పాత కొట్టాం, బొద్దవరం గ్రామాలను అనుబంధంగా చేయడం జరిగిందని ఈ గ్రామాల్లో మొత్తం రైతులను ప్రకృతి వ్యవసాయ విధానంలో మార్చడానికి ప్లాన్ చేయడం జరిగిందని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం మన భవిష్యత్తుకి అత్యవసరమని, దీనిలో భాగముగా రసాయనాలు తగ్గించి,ప్రకృతి వ్యవసాయం లోనికి మారాలని ఈ వ్యవసాయం వలన మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లదని తెలియజేశారు.డిప్యూటీ తాహాసిల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ ఒక ఉద్యమంగా మారి ప్రకృతి వ్యవసాయాన్ని చేయడానికి ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. ఏపీఎం సూర్య కుమారి మాట్లాడుతూ ప్రతి మహిళ కిచెన్ గార్డెన్ వేసుకోవాలని దాని ద్వారా ప్రకృతి వ్యవసాయం లోనికి ముందు వెళ్లాలని, రసాయన పురుగు మందులు వల్ల వచ్చే అనర్ధాలు వ్యాధుల గురించి తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలు పూర్తి సహకారం అందిస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య సభ్యులు, వివోఏలు, గ్రామ సంఘం లీడర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# నెలలోపే నష్ట పరిహారం అందిస్తాం





**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:(తాడేపల్లిగూడెం):** ఎర్రకాల వరదలకు పంట నష్టపోయిన రైతులకు నెలలోపే నష్టపరిహారం అందిం చెందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని ఆరుళ్లలో బుధవారం ప్రజా పరిష్కార వేదికలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించిన ప్రజలకు సేవ చేసే బాధ్యత తమపై ఉందని అందులో భాగంగానే గ్రామాల్లో తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం రోడ్లు డ్రైన్లు గ్రావెల్ రోడ్లు కల్వర్టులు నిర్మించేందుకు అధికారులతో సంప్రదించి రూ 17 లక్షల ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలోనే ఆ నిధులు తీసుకువచ్చి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. వాటితోపాటు గ్రామంలో ప్రజల వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి అర్జీలు స్వీకరించారు. గ్రామంలో మంచినీటికి ఇబ్బంది ఉందని నిధులు కావాలని సర్పంచ్ కోరగా జలజీవన్ మిషన్ ద్వారా ఆ సమస్య పరిష్కరిస్తామన్నారు.ఈ సందర్భంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న సిర్రా ప్రసాదు, చదలవాడ మహాలక్ష్మి లకు ఎమ్మెల్యే స్వయంగా తన సొంత నిధులతో రూ 10,000 ఆర్థిక సాయంఅందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాకరాజు వరలక్ష్మి, మండల జనసేన అధ్యక్షుడు అడపా ప్రసాద్, కూటమి నాయకులు గూడవల్లి నాగేశ్వరరావు,బెజవాడ శ్రీను, చిటకన శ్రీను, మాన్యం రామదాస్, నాయకులు మాకరాజు సతీష్, పాల్గొన్నారు.

# వైద్య శిబిరాల నిర్వహణ అభినందనీయం





**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :**(తాడేపల్లిగూడెం) గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించే దిశగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ , తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి పేర్కొన్నారు. మండలంలోని మోదుగుంటలో మాజీ సర్పంచ్ ఏపూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వారు పాల్గొన్నారు. ఏలూరు గుడ్ సమర టీన్ మల్టీస్పెషల్టి హాస్పిటల్, అగర్వాల్ కంటి ఆస్పటల్ ఆధ్వర్యంలో150 మందికి గుండె, కంటి వైద్య పరీక్షలు నందిని మెరుగైన పరీక్షల నిమిత్తం శరీరం పంపారు. ఉచితంగా మందులు అంద చేశారు.కూటమి నాయకులు సిద్ధ వీర్రాజు, కట్ట జానకి, కర్నాటి పోలిరెడ్డి, గొల్లపల్లి కొండల రావు,దండుబోయిన వెంకటరమణ, వల్లేపల్లి సత్యనారాయణ, గొల్లపల్లి కొండరాజు పాల్గొన్నారు.

# ప్రముఖ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై విచారణ జరపాలని పాస్టర్ అరేం చార్లెస్ డిమాండ్





**అక్షరవిజేత,శ్రీశైలంప్రాజెక్ట్ :** రాజమండ్రి లో ప్రవీణ్ పగడాల మృతదేహం మంగళవారం ఉదయం స్థానికులకు కనిపించింది. ఆయన రోడ్డు ప్రమాదంలో చనిపోయారని అంతా భావించారు. అయితే ఆయన శరీరంపై గాయాలు ఉన్నాయని స్నేహితులు, సన్నిహితులు చెప్తున్నారు. ప్రవీణ్ పగడాల మరణంపై అనుమానాలు ఉన్నాయని, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. క్రైస్తవ మత ప్రచారకుడు, పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో సంచలనం రేపుతోంది. రాజమండ్రి దివాన్ చెరువు - కొంతమూరు జాతీయ రహదారిపై ప్రవీణ్ పగడాల మృతదేహాన్ని మంగళవారం స్థానికులు గుర్తించారు. పక్కనే బైక్ ఉండటంతో బైక్ ప్రమాదంలో ప్రవీణ్ పగడాల చనిపోయినట్లు తొలుత భావించారు. అయితే ప్రవీణ్ పగడాల శరీరంపై గాయాలు కనిపించాయంటూ. ఆయన అనుచరులు ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల. రాజమండ్రికి ఎందుకు వెళ్లారనేదీ తెలియడం లేదు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నానికి బైక్ మీద వెళ్తున్నారంటూ కొన్ని వార్తలు వస్తున్నాయి.బైక్ మీద వెళ్తున్న సమయంలో వెనుక నుంచి ఢీకొట్టి, దాడి చేసి ఉంటారంటూ ప్రవీణ్ పగడాల సన్నిహితులు, అనుచరులు ఆరోపిస్తున్నారు. ప్రవీణ్ పగడాల ఒంటిపై గాయాలు ఉండటంతో సమగ్ర విచారణ జరపాలని పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణ వార్త క్రైస్తవ సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. సామాజిక సేవలో నిమగ్నమై ఉన్న ఆయనకు అనేక మంది అనుచరులు ఉన్నారు. ఆయన మృతితో వారి మధ్య విషాదం అలుముకుంది. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఈ కేసును ఖచ్చితంగా పరిశీలించాలని, న్యాయం జరిగేలా చూడాలని జీసస్ పవర్ ప్రేయర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ అరేం చార్లెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కష్టపడి చదవాలి



**అక్షర విజేత పోతవరం:** చిలకలూరిపేట మండలం పోతవరం స్థానిక కస్తూరిబాయి గాంధీ బాలికల విద్యాలయం బాలికల అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అషేరిఫ్యాన్ అధ్యక్షత వహించారు సైక్లోలజిస్ట్ అండ్ కౌన్సిలర్ సి హెచ్ ఫణింద్ర పాల్గొని మాట్లాడారు ఏ రంగంలో రాణించాలో నిర్ణయం చేసుకొని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని సూచించారు విద్యార్థులకు మానసిక దృఢత్వం కలిగి ఉండాలని సూచించారు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు ప్రస్తుత కాలంలో అన్ని రంగాల్లో పురుషులతో పాటు మహిళలు సమానంగా రానిస్తున్నారని తెలిపారు ఉన్నత స్థాయికి ఎదగెందుకు కష్టపడి చదువుకోవాలన్నారు ఈ సందర్భంగా మెంటల్ హెల్త్ అండ్ కెరియర్ గైడెన్స్ పై వివిధ అంశాలు సి హెచ్ ఫణీంద్ర తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,, అషేరీఫ్యాన్ పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నిరాశ్రయులను ఆదుకోవాలి




**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** నిరాశ్రయులను, వృద్ధులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని ఎయిర్ స్ట్రిప్ మహిళా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ వనచర్ల విజయలక్ష్మి పేర్కొన్నారు.పట్టణంలోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో ని వృద్ధులకు, నిరాశ్రయులకు ఆమె దుప్పట్లు, చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కే కనకదుర్గ, బి వెంకటలక్ష్మి, వి ఎన్ ప్రసాద్, రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

# అందుబాటులో నవధాన్యాలు



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** (పెంటపాడు) రైతులకు నవధాన్యాలు విత్తనాల ప్యాకింగ్ లు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి ఆర్ ఎస్ ప్రసాద్ తెలిపారు. మండలంలోని అలంపురంలో సేంద్రియ వ్యవసాయ సిబ్బంది నవధాన్య విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచుతారన్నారు. ఈ ప్యాకింగ్ లో 18 రకాల విత్తనాలు ఉంటాయని 10.200 కేజీల బ్యాగు 800 రూపాయలు ఉంటుందన్నారు. అవసరమైన రైతులు జెడ్పీఎన్ఎఫ్ మండల కోఆర్డినేటర్ మరిడి కృష్ణను గానీ, గ్రామంలోని రైతు సేవా కేంద్రాల ఇన్చార్జిని గాని సంప్రదించాలన్నారు. పచ్చిరొట్ట పంటగాను భూమిపై కవర్ కాపుగా నుండి భూమిలో పోషకాల విలువలు పెరుగుతాయి అన్నారు. కార్యక్రమంలో మరిడి కృష్ణ, వీర్రాజు శ్రీదేవి పాల్గొన్నారు.

# ఎస్సార్ ఇంగ్లిష్ మీడియం విద్యార్ధినికి నవోదయకు ఎంపిక

**కే.రిత్విక కు అభినందనలు తెలిపిన ఉపాధ్యాయులు.**



**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మర్రిపాడు మండల కేంద్రంలో గల ఎస్సార్ (లీడ్ స్మార్ట్ క్లాసెస్) ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న కె. రిత్విక ఇటీవల నిర్వహించిన 2024 - 25 సంవత్సరం నవోదయ ప్రవేశాల పరీక్షలలో చోటు దక్కించుకున్నది. మర్రిపాడు గ్రామానికి చెందిన కే.రిత్విక స్థానిక పాఠశాల ఆయన ఎస్ఆర్ (లీడ్ స్మార్ట్‌క్లాసెస్ ) పాఠశాలలో ఉపాధ్యాయులు అందించి నటువంటి చక్కటి నవోద య పరీక్ష ప్రత్యేక శిక్షణ తరగతులతో నవోదయలో సీటు దక్కించుకోవడం తమ పాఠశాల పేరు ప్రతిష్టలను పెంచే దిశగా ఉన్నాయని కే.రిత్వికకు పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం.......



**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడజిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం నాన్ భవిత కేంద్రం కోటనందూరు నందు ఫిజియోథెరపీ ప్రత్యేక అవసరముగలపిల్లలకు ఫిజియోథెరపీ క్యాంప్ బుధవారం నిర్వహించడం జరిగింది. పిల్లలు అవసరాలకు అనుగుణంగా పలు రకాల వ్యాయామాలు ఫిజియోథెరపీస్ట్ డా.టిఎన్ఎస్ సోమేశ్వర రావు చేయించారు ఈ క్యాంప్ ను మండల విద్యాశాఖఅధికారి -2 ఎం వెంకట రామ శేఖర్ విజిట్ చేసారు ..మండలంలో ఫిజియోథెరపీ అవసరమగు పిల్లలు అందరూ ఈ క్యాంప్ ను సద్వినియోగ చేసుకోవాలని పిల్లల తల్లిదండ్రులను ఎంఈఓ కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 ఎం వెంకట రామశేఖర్ , సి ఆర్ పి శేఖర్, ఐ ఈ ఆర్ పి లు ఎం.నాగ గోవింద్, ఆర్. నారాయణ రావు, ఆయా,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రమేష్ సేవలు అభినందనీయం



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు, కుటుంబ విలువలతో కూడిన బోనగిరి రమేష్ సేవలు అభినందనీయమని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన సామాజిక కార్యకర్తల సత్కార కార్యక్రమంలో ఐకాన్ అవార్డు పొందిన రమేష్ ను బుధవారం ఆయన శాలువా కప్పి అభినందించారు. నేటి యువత రమేష్ ను ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమంలో ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏపూరి సత్యనారాయణ, కూటమి నాయకులు సిద్దా వీర్రాజు, కట్ట జానకి రామయ్య, మైలవరపు రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వ పాలన...

**కోమటితిప్ప నార్త్ గ్రామంలో రూ 40 లక్షలతో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు...**



**అక్షరవిజేత,భీమవరం :** గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వ పాలన అందిస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం కోమటితిప్ప నార్త్ గ్రామంలో సుమారు రూ 40 లక్షలతో వెంకటతిప్ప హాబీటేషన్ లోని పిఆర్ రోడ్ నుండి కె ఆంజనేయులు ఇంటి వరకు (వయా) యంపిఈయస్ స్కూల్ వరకు సిసి రోడ్డుకు ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం రవాణా, మౌలిక సదుపాయాల కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభిమానులు సమాజ సేవలో భాగస్వాములు కావాలి...

**అంగన్ వాడి కేంద్రంలోని చిన్నారులకు కంచాలు, గ్లాస్ లు, బిస్కెట్స్ పంపిణీ...**



**అక్షరవిజేత,భీమవరం :** సినీ హీరోల అభిమానులు సమాజ సేవలో భాగస్వా ములు కావాలని అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉండపల్లి రమేష్ నాయుడు అన్నారు. సినీనటులు మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు వేడుకలలో భాగంగా భీమవరం మెంటే వారి తోటలోని మున్సిపల్ పాఠశాల, అంగన్ వాడి కేంద్రంలోని చిన్నారులకు మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో కంచాలు, గ్లాసులు, చాపలు, బిస్కెట్లు అందించారు. రమేష్‌నాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది రామ్‌చరణ్ పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతోనే నిర్వహిస్తున్నామని, మెగా అభిమానులు మరెన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. టౌన్ వైడ్ మెగా ఫాన్స్ అధ్యక్షుడు చల్లా రాము మాట్లాడుతూ 27న భీమవరంలో ధరణి బ్లాండ్ బ్యాంక్ లో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, మెగా అభిమానులందరూ ఈ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మెగా అభిమానులు తోట శేషు, కొప్పర్తి కోటి, కోటిపల్లి చరణ్, నాగిడి శ్యామ్, యాతం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ మృతిపై న్యాయ విచారణ జరిపించాలి...



**అక్షరవిజేత,భీమవరం :** రాజమండ్రిలోని కొంతమూరు - దివాన్ చెరువు మధ్యలో అనుమాన స్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై న్యాయ విచారణ జరిపించాలని దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందర్ కుమార్, సీనియర్ దళిత నాయకులు కేసి రాజు డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద దళిత ఐక్య వేదిక భీమవరం శాఖా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కార్యాలయ సూపరింటెండెంట్ కు వినతిపత్రాన్ని అందించారు. సుందర్ కుమార్, కేసి రాజు మాట్లాడుద్తూ పాస్టర్ ప్రవీణ్ మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ధర్నాలో గొల్ల రాజ్ కుమార్, పట్టెం శుభకర్, ఆలమూరి బాబ్జి, అంబటి ఆనంద్ కుమార్, విపర్తి పుల్లయ్య దళిత యువకులు పాల్గొన్నారు.

# చిరకాల స్వప్నం తీరెదేన్నడు..





**అక్షర విజేత ఉదయగిరి:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ వన్నువారి పాలేం గ్రామ ప్రజల దుస్థితి.ఆ గ్రామానికి రోడ్డు అన్నది చిరకాల స్వప్నం .. అడుగడుగునా గుంతల మయం వర్షం వస్తె ప్రయాణం నరకం ఆపద సమయంలో టౌన్ కి వెళ్ళాలి అంటే యమలోకం అంచుల దాక వెళ్లే రహదారి, అలాంటిది 4 3 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం మొదలు పెట్టగానే మా కష్టాలు తిరాయి అంటూ ఆనంద పడేలోపే కరోనా వృదృతి తిరా తగ్గాక పనులు మొదలుపెట్టి సగం లో ఆపేసిన వైనం .. ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా కానరాదు మార్గం ప్రజలు నిత్యం నరకం ఇటీవలి కాలంలో వివిధ వాహనాలు ప్రయాణించే సయంలో పాడైన రొడ్డు నుంచి కంకర రాళ్ళు ఎగిరిపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనం వెళితే విపరీతమైన దుమ్ము ధూళి చుట్టూ పక్కల కమ్మేస్తూ వున్నవి.. నిత్యం కాలినడకన ప్రయాణించే విద్యార్థుల వ్యద వర్ణనాతీతం .. ఇకనైనా అధికారులు స్పందించి ఈ గ్రామ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుస్తానని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.

# మైనర్ బాలికలను లైంగిక వేధింపులకు గురి చేస్తే కఠిన శిక్షలు...

**ఏపిఎం అనిల్ కుమార్.**



**అక్షర విజేత కోటనందూరు:** మైనర్ బాలికలను లైంగిక వేధింపులకు గురి చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్డి జెండర్ ఏపిఎం అనిల్ కుమార్ అన్నారు.కాకినాడ జిల్లా,తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏపీఎం సూర్య కుమారి అధ్యక్షతన జరిగిన పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీఎం అనిల్ కుమార్, ట్రస్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో 146 కోట్ల జనాభా కలిగి ఉన్నదని 40 శాతం మైనర్ లు ఉన్నారని తెలియజేశారు. 53% మైనర్లు లైంగిక వేధింపులకు గురవుతున్నారని తెలియజేస్తూ, మైనర్ బాలికల పట్ల లైంగిక వాంఛ కలిగిన, రక్షించాల్సిన వారే ఇటువంటి నేరాలకు పాల్పడితే రెట్టింపు శిక్షలు ఉంటాయని, నేరం చేయకపోయినా చేస్తున్న వ్యక్తులకు సహకరించిన వారికి కూడా శిక్షలు ఉంటా యని అన్నారు. నేరం ఎప్పుడు జరిగిన కేసు పెట్టుకునే అవకాశం ఉందని కోటనందూరు మండలంలో ఇటువంటి నేరాలు జరిగితే స్థానిక పోలీసులకు, మహిళా పోలీసుల కు, జెండర్ ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. మైనర్ ఆడపిల్లలను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని తెలియజే శారు.ఈ అవగాహన సదస్సులో మండల మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ ముక్కుడుపల్లి లోవమ్మ, మరియు కార్యవర్గం వివోఏలు, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు, వెలుగు సిబ్బంది, పడాల చారిటబుల్ ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ను నిషేదించి ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన వాటిని వినియోగించుకోవాలి...





**అక్షరవిజేత,భీమవరం :** ప్లాస్టిక్‌ను నిషేదించాలని,వాటికి ప్రత్యామ్నా యంగా జిల్లా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని వాటినే వినియోగించుకోవాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక భీమవరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో బార్డోలి స్కూల్ విద్యార్థులతో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ గంధం శ్రీదేవి,ఉపాధ్యాయులు ఉమాశంకర్, కే జ్యోతి మాట్లాడు తూ ప్లాస్టిక్ నిషేధంపై నేటి విద్యార్థులు యువత దృష్టి సారించా లని,ప్లాస్టిక్ వాడకంతో ఎన్నో అనర్థాలున్నాయన్నారు. నిర్వాహకు లు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్లాస్టిక్ కు ప్రత్యామ్నా యంగా ఎన్నో వస్తువులు వచ్చాయని, గుడ్డ సంచులనే వాడాలని కోరారు. అనంతరం బ్యాంక్ కాలనీలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు.

# మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిపై చర్యలు తీసుకోవాలి...




**భీమవరంలో శాంతి ర్యాలీ, తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టిన ఎపి క్రిస్టియన్ ప్రొటెక్షన్ అసోసియేషన్ సభ్యులు...**

**అక్షరవిజేత,భీమవరం:** మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎపి క్రిస్టియన్ ప్రొటెక్షన్ అసోసి యేషన్ చైర్మన్, ఎండి ఇష్మాయే లు, రాజేష్ కన్నా అన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిపై న,పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై న్యాయ విచారణ జరిపించా లని కోరుతూ బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముందు గా ప్రకాశం చౌక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతిపత్రాన్ని అందించారు.వారు మాట్లా డుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజమండ్రి ధవళేశ్వరంకు చెందిన వ్యక్తులు క్రైస్తవులను దూషిస్తూ శిలువను కూల్చివేయా లంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం దారుణమని,



సిలువను అపహాస్యం చేస్తూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. ఇటువంటి వారిపై వెంటనే చర్యలు తీసుకుని చట్ట పరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా పాస్టర్ ప్రవీణ్ మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందర్ కుమార్, సీనియర్ దళిత నాయకులు కేసి రాజు, వై జె ప్రసాద్ రాజు, కె సురేష్, పురుషోత్తం, కె డేవిడ్ రాజు, ఎస్ శివాజీ, బి రాజు,తోట ఆదాము,ఎం సల్మాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మెకానికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మాధవరావుకు ఆంధ్ర యూనివర్సిటీ పీహెచ్డీ ప్రధానం...



**అక్షరవిజేత,భీమవరం:** భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకా నికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సింగూరు మాధవరావు ఆంధ్ర యూనివ ర్సిటీ నుండి మెకానికల్ ఇంజ నీరింగ్ లో పిహెచ్డి పొందారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణంరాజు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం తరుపున వైస్ ప్రెసిడెంట్ ఎస్వి రంగరాజు డాక్టర్ మాధవరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వివిఎస్ కేశవరావు పర్యవేక్షణలో తాను" ఎక్స్పరిమెంటల్ ఇన్వెస్టిగేషన్ ఆన్ మెకానికల్ అండ్ మెషనబులిటీ బిహేవియర్ ఆఫ్ అల్యూమినియం హైబ్రిడ్ మెటల్ మెట్రిక్స్ కాంపోజిట్"అనే అంశంపై తాను చేసిన పరిశోధనకు యూనివర్సిటీ పీహెచ్డీ ప్రధానం చేసింది అన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ కే సురేష్ బాబు మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ లో వస్తున్న పరిశోధనలు యంత్రాలు మరింత సమర్థవంతంగా పనిచేయటానికి వాటి జీవన ప్రమాణం పెంచడానికి ఎంతగానో ద్వాదపడతా యన్నారు. మంచి పరిశోధ నలు చేసిన డాక్టర్ మాధవ రావును అభినందించారు.

# శ్రీ ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మీ పోలేరమ్మ అమ్మవారి గ్రామ సంచారము..



అక్షరవిజేత,భీమవరం:శ్రీ ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మీ పోలే రమ్మ అమ్మవారు పూరి గుడి దగ్గర నుండి పదవ రోజు వివిధ రకము లవాయిద్యములతో శ్రీ అమ్మవారి గ్రామ సంచారము ఈ రోజు ఉదయం గం. 10-00 గం.ల నుండి గాంధీనగరం, తాడేరు వంతుని కింద రోడ్డు, బి ఎన్ రోడ్డు, పుంత రోడ్డు , పరిమి వారి తోట మీదుగా అమ్మవారు పూరి గుడికి చేరు కున్నారు.ఆసాధులు అమ్మవారిని ప్రతి ఇంటిముందుకువొచ్చి దర్శన మిచ్చారు. భక్తులు యావన్మంది అమ్మవారికి హారతులు సమర్పించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కాగలిగారు. ఈ రోజు ఉదయం 7.00 గం. లకునల్లం.సూర్యారావు,తులసి సాయంత్రం 6.00గం.లకు నల్లం సత్యదేవ్ పాల్,పద్మలత దంపతులచే అమ్మవారికి కుం కుమ పూజలు,ప్రసాద వితరణ జరిగినది.గురువారం(27-03-2025) ఉదయం 9.00గం.ల కు శ్రీ ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మీ పోలేర మ్మ దేవాలయంలో చండీ హెూమం జరుగుచు న్నది.కావున భక్తమహాస యులు అందరు వొచ్చి అమ్మ వారిని దర్శించుకుని తీర్థప్ర సాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు. ఇట్లుకార్యనిర్వహణాధికారి జి.ఎన్.సీతారామ రాజు.

# మున్సిపాలిటీలోని వివిధ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ధర్నా.... సిపిఎం

**కాలనీలలో సమస్యలను పరిష్కరించకుంటే రిలే నిరాహార దీక్ష చేపడతాం.**

**మున్సిపల్ చైర్మన్ కమిషనర్ కు , ఆరోకు వినతి పత్రాలు అందజేత.**



అక్షర విజేత నందికొట్కూర్ :నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా చేపట్టారు. ఈ ధర్నా సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ ,విలేకరుల కాలనీ , శేష శేనారెడ్డి నగర్ జగనన్న కాలనీ సీఎస్ఐ పాలెం కాలనీలో ఏళ్ల తరబడి నెలకొన్న డ్రైనేజీ రోడ్లు కాలువలు లేకపోవడంతో వర్షాకాలంలో వర్షం నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మరిపేట కాలనీలో మరుగుదొడ్లు తొలగిం చాలని, వీధి స్తంభాలు ఏర్పాటు చేసి లైట్లు బిగించాలని, అలాగే జగనన్న కాలనీలో రోడ్లు వేసి మంచినీటి సౌకర్యం కల్పించి ప్రజలకు ఇబ్బందులు కలవకుండా చూడాలని అక్కడ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇవ్వాలని, కాలనీలో చౌక డిపో ను ఏర్పాటు చేయాలని ,ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేయాలని మున్సిపాలిటీ లో అర్హులైన పేదలకు వితంతు, వికలాంగ వృద్ధాప్య, ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. త్వరలో సమస్యలు పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపడతామని ఆయన హెచ్చరించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డికి, ఆర్వో మధుసూదన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు టి.గోపాలకృష్ణ, ఉస్మాన్ భాష ,ఆర్ జయ,వెంకటేశ్వర్లు గౌడ్ ,బోయ మధు బాబు నాయుడు ,గోకారి ,బాలస్వామి ,రషీద్ ఖాన్ ,మంజుల ,రసీదా ,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి పి.హెచ్.సి.లో కేంద్ర బృందం తనిఖీ

**ఆరోగ్య కేంద్రాల స్థితిగతులు, అందుతున్న వైద్యంపై ఆరా..**



అక్షర విజేత అనంతగిరి:అల్లూరి సీతాతారామరాజు జిల్లా అనంత గిరి మండల పరిధిలో తనిఖీలు చేశారు.ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర వైద్య, ఆరోగ్య బృందం ప్రతినిధులు అల్లూరి సీతారామ రాజు జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో బుధవారం పర్యటించారు.ఢిల్లీ నుంచి డాక్టర్ షణ్ముఖవెల్, డాక్టర్ మనీషా స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను రెండు రోజులు పాటు తనిఖీ చేశారు.మందుల స్టాక్, రికార్డులను పరిశీలించారు. అనంతరం రక్త పరీక్షల గదికి వెళ్లి నెల వారీగా నమోదవుతున్న మలేరియా,టైఫాయిడ్ కేసుల వివరాలను వైద్యాధికారులు జ్ఞానేశ్వరి,జాహ్నవిలను అడిగి తెలుసుకున్నారు. కేసుల వివరాలు ఆన్లైన్లో నమోదు కావడంలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.వార్డుల్లో ఉన్న రోగులతో మాట్లాడి,అందుతున్న వైద్యంపై ఆరా తీశారు.గ్రామాల నుంచి ఆరోగ్య కేంద్రాలకు మధ్య దూరం,రవాణా సౌకర్యం,రోడ్ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిక్ న్యూబోర్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్సీయూ)ను, పుట్టిన బిడ్డలు,బాలింతల ఆరోగ్య పరీక్షలు, అధికంగా నమోదవుతున్న కేసులను పరిశీలించి పలు సలహా, సూచనలు చేశారు.డాక్టర్ రానా,మంజు భార్గవి రాంబాబు, ఉపేంద్ర, నర్సింగరావు,బాలమ్మ ఎమ్మెల్ హెచ్ పి లు,ఏ ఎన్ ఎమ్ లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనేతరుడు గోవింద్ కు బినామీ అవతారం ఎత్తిన జనసేన నాయకుడ

**నూతన పెసా కమిటీ సెక్రెటరీ మజ్జి నాగమణి భర్త రామకృష్ణ**







అక్షర విజేత హుకుంపేట:హుకుంపేట కేంద్రంలో పంచాయతీ కార్యాలయంలో ఎదురుగా..మజ్జి రామకృష్ణ జనసేన నాయకుడు,భార్య హుకుంపేట పెసా ఉపాధ్యక్షురాలు, మొన్ననే జనసేన పార్టీలో చేరి,మూడు రోజులు కాకుండానే ,హుకుంపేట లో ,గిరిజనుడు జన్ని ప్రశాంత్ బడ్డీ షాపు వేసిన, వివాదంలో ఉన్న స్థలం లో,గిరిజనేతరుడు కోడిదాసు గోవింద్ తొ,కలిసి గోవింద్ కు బినామీ గా ఉంటూ..జన్ని ప్రశాంత్ బడ్డీ కొట్టు వేసిన స్థలాన్ని కబ్జాకు తెగబడటాన్ని గిరిజన ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.కోడిదాసు గోవింద్ గిరిజనేతరుడు ,అతని కుటుంబానికి మూడు షాపులు,మూడు ఇల్లు ,హుకుంపేట మాజీ జడ్పీటీసీ కొర్ర కాసులమ్మ పేరిట ఉన్నాయి, అయిన ఆశ తగ్గని కోడిదాసు గోవింద్ మళ్ళీ మజ్జి రామకృష్ణ ద్వారా గిరిజనుడైన జన్ని ప్రశాంత్ అదే స్థలంలో బడ్డీ కొట్టు పెట్టుకున్న స్థలం కబ్జాకు తెగబడ్డారు.గతంలో ఇదీ ప్రభుత్వ స్థలం ఎవరు ఆక్రమణ కు పాల్పడరాదని హుకుంపేట రెవెన్యూ తహాశీల్దార్ పేరిట బోర్డు పాతి,ఇప్పుడు అదే స్థలం కబ్జాకు జన సేన నాయకుడు మజ్జి రామకృష్ణ ద్వారా ,గిరిజనేతరుడు గోవింద్‌కు బినామీగా ఉంటే మాత్రం రెవెన్యూశాఖ సహాయ,సహకారాలు. అందించడం సిగ్గూ చేటని పలువురు వాపోతున్నారు.బినామీ గా తయారై గిరిజనేతరుల తో జట్టు కట్టిన మజ్జి రామకృష్ణ, అతని భార్య,పెసా కమిటీ ఉపాధ్యక్షు రాలి పై జనసేన పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుని,గిరిజనుడు జన్ని ప్రశాంత్ కు న్యాయం చేస్తుందో,కబ్జా దారుడైన రామకృష్ణ, నాగమణి లను జనసేన పార్టీ రక్షిస్తుందో,శిక్షిస్తుందో ననీ ఆసక్తి గా గిరిజనులు ఎదురు చూస్తున్నారు.ఈ వ్యవహారం లో హుకుంపేట రెవెన్యూ శాఖ అధికారులు తీరు తీవ్ర వివాదస్పందంగా ఉంది.

# అరకులో పాస్ పోర్ట్ సేవలు సులభం

**గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి అరకు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం..**





అక్షర విజేత అరకువేలి:అరకులోయలో పాస్ పోర్ట్ సేవలు సులభంగా అవుతుందని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కోరిన అరకు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ఈరోజు Mar-26 అరకువేల్లి పాస్ పోర్ట్ సేవ కేంద్రంలో పాస్ పోర్ట్ క్లియరెన్స్ సర్టిఫికెట్ అందుకున్న అరకు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం,ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో పాస్ పోర్ట్ సేవ కేంద్రం ఈ ప్రాంతంలో అందుబాటులో లేక ఇబ్బందిగా ఉండేది.విశాఖపట్నం, హైదారాబాద్ వంటి దూర ప్రాంతంలో వెల్లి చేసుకొనే వాలు గిరిజన ప్రాంత ప్రజలు చాల ఇబ్బంది పడేవలం కానీ ఇప్పుడు మన ప్రాంతంలో అప్లికేషన్ పెట్టిన వెంటనే అన్నీ ఎంక్వైరీ చేసుకొని ఒకటి రెండు రోజుల్లో పాస్ పోర్ట్ క్లియరెన్స్ సర్టిఫికెట్ వారంలోపు పాస్ పోర్ట్ అందిస్తున్నారని పేర్కొన్నారు.గిరిజన ప్రాంత ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో (POPSK) అరకు పాస్ పోర్ట్ ఇన్స్పెక్టర్ కిషోర్,(POPSK) అరకు పాస్ పోర్ట్ మేనేజర్ నితీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ విద్యార్థులతో ముఖాముఖి





అక్షర విజేత, కుప్పం: చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని నాలుగు రోజులు పర్యటనలో భాగంగా మొదటిరోజు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 108 గంటల పంచాంగ పుస్తకాలతో బాలత్రిపుర సుందరి దేవికి అలంకరణ...



అక్షరవిజేత,భీమవరం : ఉగాది పండుగను పురస్క రించుకుని భీమవరం మెం టేవారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారికి 108 గంటల పంచాంగ పుస్తకాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో ఎపి రాష్ట్ర పురోహిత గౌరవాధ్యక్షులు యమిజాల లక్ష్మి నరసింహ మూర్తి ల అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 108 గంటల పంచాంగ పుస్తకాలతో పూజ చేసి భక్తులకు పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, బాల త్రిపుర సుందరి మహిళ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అనంతగిరిలో ముగిసిన పోషణ్ -భి,పడాయి-భి...



అక్షర విజేత అనంతగిరి:అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని చిలకలగడ్డ పంచాయితీ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో కేంద్ర ప్రభుత్వ పోషణ్ భి - పడాయి భి కార్యక్రమం సిడిపిఓ సిహెచ్ సంతోషి కుమారి,అదనపు సిడిపిఓ అచ్యుతంభ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా123 మెయిన్ అంగన్వాడి కార్యకర్తలకి 131 మినీ అంగన్వాడి కార్యకర్తలకు రెండు గ్రూపులకు ఆరు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించ డమైనది.శిక్షణలో ఎన్ఐపిసిసిడి వారిచే రూపొందించిన “ నవచేతన ఆధార్ శీలా” అనే రెండు కొత్త భావనలు కార్యకర్తలకు పరిచయం చేయడం ద్వారా 0-6 సంవత్సరాల పిల్లలకి విద్య - అంగన్వాడి విద్య అందించబడుతుంది.ఈ ఆరు అంగన్ వాడి సూపర్వైజర్లు అంగన్వాడి విద్య బలోపేతానికి అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది.వెయ్యి రోజుల సంరక్షణ దివ్యాంగుల పిల్లలను గుర్తించడం వారి సంరక్షణ మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు శాంతి ప్రియ,రామయ్యమ్మ,ఝాన్సి లక్ష్మి, గాయత్రి దేవి,లక్ష్మి లావణ్య,సునీత, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడురోజులపాటు సేవా కార్యక్రమాలతో రామ్ చరణ్ తేజ పుట్టినరోజు వేడుకలు...




అక్షరవిజేత,భీమవరం : సినీ నటులు మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తేజ పుట్టినరోజు వేడుకలను మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలోమూడురోజులపాటు సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని టౌన్ వైడ్ మెగా ఫాన్స్ అధ్యక్షుడు చల్లా రాము అన్నారు. మంగళవారం బివి రాజు కళాశాల రోడ్డులోని శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో పూజ కార్యక్రమాలను పుట్టినరోజు వేడుకలను ప్రారంభించారు.రాము మాట్లాడుతూ మూడురోజులపాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహి స్తున్నామని, 26న దివ్యంగులకు నూతన వస్త్రాలు, అంగన్ వాడి కేంద్రంలోని చిన్నారులకు స్టీల్ కంచాలు, గ్లాస్లు, పండ్లు పంపిణి, 27న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని, మెగా అభిమానులందరూ ఈ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మెగా అభిమానులు యాసా అనిల్, కొప్పినీడి బాబి, కొప్పర్తి కోటి, యడ్లపల్లి రాంబాబు, చింతా లక్ష్మణ్, కోటిపల్లి చరణ్ ,వశిష్ట వర్మ, , కొప్పిశెట్టి ప్రసాద్, , యర్రం శెట్టిశ్రీను సురేష్ పాల్గొన్నారు.

## వాస్తు పండిట్ సుబ్రమణ్యంకు సీవీ రామన్ పురస్కారం...



**అక్షరవిజేత,భీమవరం :** పశ్చిమ గోదావరి జిల్లా గరగ పర్రుకు చెందిన జ్యోతిష్య వాస్తు పండిట్ బ్రహ్మశ్రీ సన్నిధిరాజు జయప్రకాశ్ సుబ్రమణ్యం సీవీ రామన్ అకాడమీ పురస్కారాన్ని అందుకున్నారు. సీవీ రామన్ అకాడమీ (సేవా, సాంస్కృతిక సంస్థ ) ప్రతి ఏడాది వివిధ రంగాలలో ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన వారికి పురస్కారాలు అందచేస్తుందని, ఇందులో భాగంగా ఈనెల 16న హైదరాబాద్ లో హరిహర కళాభవన్లో జరిగిన అవార్డ్ ల ప్రదానోత్సవంలో ఈ పురస్కారాన్ని అందుకున్నట్లు సుబ్రమణ్యం తెలిపారు. గత 22 సంవత్సరాలుగా జ్యోతిష్య వాస్తు అంశాలలో విశేష సేవలందిస్తున్నానని, దీనిలో భాగంగానే సీవీ రామన్ అకాడమీ పురస్కారాన్ని అందుకున్నట్లు తెలిపారు. అవార్డు అందుకున్న సుబ్రమణ్యంను పట్టణ పండితులు ప్రముఖులు అభినందించారు.

## ఎమ్మిగనూరు నుండి కమ్మలదిన్నే వరకు డబుల్ లైన్ రోడ్డు వేయండి

**సింగల్ లైన్ రోడ్డు ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి**



**అక్షర విజేత ఎమ్మిగనూరు :** ఎమ్మిగనూరు లోనే ఆర్ అండ్ బి కార్యాలయంలో డీఈఈ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ )నాగరాజుకు ఆర్ ఏ వి ఎఫ్, డి ఎస్ వై ఏ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు ఖాజా కృష్ణ వెంకటేశు మాట్లాడుతూ కూటమే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు వేస్తామని చెప్పి అడుగుకోగుంత మాదిరిగా తయారై ప్రయాణికులకు నరకప్రాయంగా తయారైన ఎమ్మిగనూరు నుండి కమ్మలదిన్నె గ్రామం వరకు డబుల్ లైన్ రోడ్ వేయాలని వారు కోరారు గత ప్రభుత్వం 22 కోట్లతో డబుల్ రోడ్డు మంజూరు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని కుదిస్తూ కేవలం 6 కోట్లు వెచ్చించి సింగల్ లైన్ రోడ్డుకు ప్రతిపాదనలు వేయడం దారుణమని ఈ రోడ్డు నిత్యం ఎమ్మిగనూరుకు చదువుకొనుటకై వచ్చే విద్యార్థులతో రోజువారి కూలీలతో మరియు రోజు డ్యూటీ కి వెళ్లే వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులతో రైతులతో రద్దీగా తయారైందని అన్నారు అటుగా ప్రముఖ పుణ్యక్షేత్రం ఉరుకుంద ఈరన్న స్వామికి వెళ్లే భక్తులకు సైతం నరకయాతన తప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు కూటమి నాయకులు ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ రోడ్డును డబుల్ లైన్ రోడ్డుగా మంజూరు చేయించి వేయాలని వారు కోరారు

## రేషన్ కార్డ్ ఈకేవైసీ గడువును పొడగించాలి

**ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు**



**అక్షర విజేత ఎమ్మిగనూరు :** రేషన్‌కార్డ్ ఈకేవైసీ చేసుకునేందుకు ఏప్రిల్ చివరివరకు గడువు పొడగించాలని ఐ. ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు డిమాండ్ చేశారు.బుధవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు డిప్యూటీ తహసీల్దార్ కి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డ్ ఈకేవైసీ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 31వ తేదీ వరకు సమయం ఉందని,కానీ గ్రామీణ ప్రజలు సుదూర ప్రాంతాలకు అయినా హైదరాబాద్ బెంగళూరు గుంటూరు ముంబై ప్రాంతాలకు వలస వెళ్లారని తెలిపారు. అలాగే వరుస సెలవులు పండగలు ఉండడంతో ఈ కేవైసీ పూర్తి చేయడం సాధ్యం కాదని తెలిపారు.కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రేషన్ కార్డ్ ఈ కేవైసీ గడువును ఏప్రిల్ చివరి రోజు వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వ అధికారులు ఇంటివద్దకు వచ్చి ఈ కేవైసి పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎం.సత్యన్న,ఐ.ఎఫ్.టియు డివిజన్ నాయకులు బాబు,పి.వై.ఎల్‌డివిజన్‌కన్వీనర్ మునెప్ప,నాయకులుహనుమంతప్ప,రాజు,మునిశెట్టి పాల్గొన్నారు

# కుక్కల తిండిని వదల్లేదా జగన్ పాలనలో వెలుగులోకి మరో కుంభకోణం

**అమరావతి:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో మరో అవినీతి కుంభకోణం తాజాగా బయటపడింది. ఈసారి పోలీసు శాఖలో విధులు నిర్వర్తించే శిక్షణ పొందుతున్న జాగిలాలకు (కుక్కలు) పెట్టే ఆహారంలోనూ నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. నాసిరకమైన ఆహారాన్ని కొనుగోలు చేసి జాగిలాల ఆరోగ్యాన్ని దెబ్బతీశారని, అంతేకాకుండా కుక్క పిల్లల కొనుగోలులోనూ నిబంధనలు ఉల్లంఘించారని ప్రభుత్వం తాజాగా గుర్తించింది. ఈ నేపథ్యంలో బాధ్యులైన అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి అభియోగాలు నమోదు చేసింది. ఈ మేరకు హోంశాఖ ఇన్‌ఛార్జి ముఖ్యకార్యదర్శి జి.విజయ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం ఎచ్చెర్ల ఏపీఎస్పీ బెటాలియన్‌లో డీఎస్పీగా పనిచేస్తున్న టి.శ్రీనివాసరావు, గతంలో 2012 ఫిబ్రవరి నుంచి 2023 మే 3 వరకు రాష్ట్ర స్థాయిలో ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ స్పెషల్ సెక్యూరిటీ గ్రూపుల్లోని డాగ్ స్క్వాడ్ విభాగానికి ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. శిక్షణకు అనువైన జాగిలాల ఎంపిక, వాటి కొనుగోలు బాధ్యతలు ఆయన చూసేవారు. ఈ సమయంలో ఆయన నిబంధనలు పాటించకుండా 35 కుక్క పిల్లలను కొనుగోలు చేశారని తేలింది. అంతేకాకుండా, నిర్దేశిత ప్రమాణాలు లేని నాసిరకమైన ఆహారాన్ని కొనుగోలు చేసి వాటికి పెట్టేవారని ఆరోపణలు ఉన్నాయి. ఆ ఆహారంలో 8 రకాల పదార్థాలు ప్రమాణాల కంటే



చాలా తక్కువగా ఉండటంతో శిక్షణ పొందుతున్న కుక్క పిల్లల ఆరోగ్యం దెబ్బతింది.దీంతో ఆరు కుక్క పిల్లలను శిక్షణ నుంచి తప్పించి, వాటి స్థానంలో కొత్త వాటిని తీసుకువచ్చారు. అయితే, ఇలా చేయాలంటే హ్యాండ్లర్ల రిక్వెస్ట్ లెటర్, ఇన్‌స్ట్రక్టర్ల అభిప్రాయం, వెటర్నరీ వైద్యుల సర్టిఫికేషన్, ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరి. కానీ ఈ నిబంధనలేవీ పాటించలేదని గుర్తించారు. దీనివల్ల కొత్తగా తెచ్చిన కుక్క పిల్లలకు వ్యాక్సినేషన్, ఆహారం వంటి వాటి ఖర్చులకు అదనంగా బడ్జెట్ కేటాయించాల్సి వచ్చింది. శిక్షణ కూడా ఆలస్యమైంది. ఈ వ్యవహారం వైసీపీ ప్రభుత్వ హయాంలో 2021 జనవరి 28 నుంచి 2023 ఏప్రిల్ 24 మధ్య జరిగిందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావుతో పాటు అప్పట్లో ఐఎస్‌డబ్ల్యూ విభాగం ఎస్పీగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన కె.సూర్యభాస్కర్‌రెడ్డిపైనా ప్రభుత్వం అభియోగాలు నమోదు చేసింది.- ఆయిల్‌లోనూ స్వాహా పర్వం...కేవలం కుక్కల ఆహారంలోనే కాకుండా, ఐఎస్‌డబ్ల్యూలోని పోలీసు వాహనాలకు కొట్టే ఆయిల్ విషయంలోనూ నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. 2022 మే నుంచి 2023 ఏప్రిల్ మధ్య 8 వాహనాలకు 4,093 లీటర్ల పెట్రోల్ వినియోగించినట్లు రికార్డుల్లో చూపించి నిధులు డ్రా చేసుకున్నారు. అయితే ఆ సమయంలో ఆ వాహనాలు అసలు తిరగనేలేదని తేలింది. అప్పట్లో ఐఎస్‌డబ్ల్యూ మోటారు ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో డీఎస్పీగా పనిచేసి ప్రస్తుతం పీటీవో డీఎస్పీగా ఉన్న డి.కోటేశ్వరరావు, ప్రస్తుతం కృష్ణా జిల్లాలో ఆర్ఎస్సైగా పనిచేస్తున్న ఎం.సతీష్‌కుమార్, కాకినాడ బెటాలియన్‌లో ఆర్ఎస్సైగా ఎం.కృష్ణను ఈ నిధుల దుర్వినియోగానికి బాధ్యులుగా ప్రభుత్వం పేర్కొంది. ఐఎస్‌డబ్ల్యూ విభాగం ఎస్పీగా పనిచేసి పదవీ విరమణ చేసిన కె.సూర్యభాస్కర్‌రెడ్డి పర్యవేక్షణ లోపం వల్లే ఈ అక్రమాలు చోటుచేసుకున్నాయని, ఆయన ఇద్దరు ఎస్పీఎఫ్ కానిస్టేబుళ్ల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ప్రభుత్వం అభియోగాలు మోపింది.మొత్తానికి జగన్ పాలనలో పోలీసు శాఖలో జరిగిన ఈ తాజా కుంభకోణం సంచలనమైంది. ప్రభుత్వ నిధులు ఏ స్థాయిలో దుర్వినియోగమయ్యాయో తెలియజేస్తోంది. శిక్షణ పొందుతున్న మూగజీవాల ఆహారం విషయంలోనూ కక్కుర్తి పడటం విస్మయానికి గురిచేస్తోంది. ఈ ఘటనపై ప్రభుత్వం వేచి చూడాలి.

# విడదల రజనీని వైసీపీ మోయడం అవసరమా



**చిలకలూరిపేట :** విడదల రజనీ. టీడీపీ నుంచి జంప్ చేసి వైసీపీలోకి వచ్చిన నాయకురాలు. ఆమె చిలకలూరిపేట నుంచి 2019లో జగన్ వేవ్ లో గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. ఆ తరువాత ఆమెకు మంత్రి పదవి కూడా దక్కింది. దాంతో ఆమె స్టేట్ వైడ్ లీడర్ అన్న ఇంప్రెషన్ అయితే క్రియేట్ అయింది. నిజానికి విడదల రజనీకి అంత బలం ఉందా స్థాన బలం ఏ మేరకు ఉంది. ఆమె రాజకీయ పరపతి పలుకుబడి వైసీపీకి ఎంత మేరకు ప్లస్ అయ్యాయి అన్నది వైసీపీలోని వారే ఆలోచించుకోవాల్సి వస్తోంది.వైసీపీ పుట్టిన నాటి నుంచి అందులో ఉన్న వారు మర్రి రాజశేఖర్ వంటి వారు. పునాది నుంచి ఉన్న వారు ఇపుడు పార్టీని వీడిపోయారు. టీడీపీలో విడదల రజనీ ఉన్నపుడు వైసీపీ అధినాయకత్వాన్ని చాలా ఎక్కువగా విమర్శలు చేస్తూ వచ్చారు. కానీ ఆమెను చేర్చుకుని అందలాలు అందించడమే వైసీపీలో స్పెషాలిటీ అని అంటున్నారు.ఇక ఆమె ఎమ్మెల్యే అయ్యాక వైసీపీలో వర్గ పోరుకు నాంది పలికారు అని అంటారు. పార్టీలో ముందు నుంచి ఉన్న వారు తన గెలుపునకు సహకరించిన వారిని ఆమె సైడ్ చేయడంతోనే చిలకలూరిపేట వైసీపీలో విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయని అంటారు.ఇక ఆమె మంత్రి అయ్యాక అనుసరించిన విధానాలు దూకుడు వంటి వాటి మీద చర్చ ఉండనే ఉంది. ఆమె హయాంలో అక్రమాలు జరిగాయని టీడీపీ ప్రభుత్వం ఒక వైపు కేసులు పెడుతోంది. ఆమె హయాంలో జరిగిన అవకతవకలను ఒక్కోటీ వెలికితీస్తున్నారు. ఇక ఆమె అధికారంలో ఉన్నపుడు బాధితులం అయ్యామని అంటున్న వారికి ఇపుడు టీడీపీ అండగా ఉండటంతో ధైర్యంగా బయటకు వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారు. దాంతో ఆమె కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విడదల రజనీ మాత్రం తన మీద పెడుతున్న కేసులు అన్నీ రాజకీయ కక్షతోనే అని అంటున్నా ఆధారాలు ఉన్నాయని కూటమి పెద్దలతో పాటు అంతా అంటున్నారు.అనూహ్యంగా మంత్రిగా అవకాశం రావడంతో ఆమె రాజకీయగా దూకుడు చేశారని అంటున్నారు. ఆమె అనుచరులు ఆమె వర్గం అంతా కూడా చిలకలూరిపేటనే కాదు మొత్తం పల్నాడు జిల్లాలోనే చక్రం తిప్పారని అంటున్నారు. ఆమె సమీప బంధువులు పీఏ కలెక్షన్ల పర్వానికి తెర తీశారు అన్న విమర్శలు ఉన్నాయి.అలాగే బదిలీలు ప్రమోషన్లలో విపరీతంగా అవినీతి ఆ రోజులలో జరిగింది అని అంటున్నారు. ఇక వైద్య ఆరోగ్య శాఖలో అడ్డగోలు నియామకాలు చేపట్టారని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఇక స్టోన్ క్రషర్ యజమాని ఒకరిని బెదిరించి రెండు కోట్ల రూపాయలు పైగా వసూలు చేసినట్లుగా బాధితులు ఆరోపిస్తున్నారుఇవే కాదు రైతులు కొందరికి ప్రభుత్వం సొసైటీగా ఏర్పడితే ప్రభుత్వం భూములు కేటాయించింది. ఆ సాగు భూముల మీద వైసీపీ పెద్దల కన్ను పడడంతో ఆ భూములకు రేటు ఫిక్స్ చేసి మరీ వారికి రైతుల నుంచి విక్రయించేలా చేయడంతో మాజీ మంత్రి వర్గీయుల పాత్ర కీలకంగా ఉందని ఆరోపణలు ఉన్నాయి. అంతే కాదు జగనన్న కాలనీల పేరిట రైతుల నుంచి భూములు తీసుకుని ప్రభుత్వం కట్టిన రేటు కంటే తక్కువ మొత్తాన్ని వారికి చెల్లించి నోట్లో మట్టి కొట్టారన్న దాని మీద వారంతా పోలీస్ స్టేషన్లకు వెళ్ళి మరీ ఫిర్యాదులు చేస్తున్నారు.ఇలా ఒకటి రెండూ కాదు అనేక వివాదాలు అనేక విషయాలలో మాజీ మంత్రి పేరు రావడం ఆమె మీద కేసులు పెడుతున్నారు. దాంతో ఆమె అరెస్ట్ తప్పదని కూడా ప్రచారం సాగుతోంది. అయితే ఇంత జరిగినా వైసీపీ విడదల రజనీని మోయాలా అన్న చర్చ కూడా సాగుతోది. ఆమె వల్ల పార్టీకి ఎంత మేరకు లాభం అన్న చర్చ కూడా చేసేవారు ఉన్నారు. బలమైన నాయకులను ఎంతో మందిని కేవలం ఆమె కోసం వదులుకోవడం ద్వారా వైసీపీ ఇప్పటికే భారీ ఎత్తున రాజకీయ మూల్యం చెల్లించింది అని అంటున్నారు.ఇపుడు ఆమెను వెనకేసుకుని వైసీపీ వస్తే కనుక ఆ తప్పులను మోయడం తప్ప వేరొకటి కాదని అంటున్నారు. ఒక విధంగా పార్టీ ఇమేజ్ ని ఫణంగా పెట్టి ఇదంతా చేయాలని అంటున్నారు. వైసీపీ అయితే ఏమి ఆలోచిస్తోందో తెలియదు కానీ పేటలో ఉన్న వైసీపీ నేతలు క్యాడర్ మాత్రం ఈ విషయంలో పార్టీ గమ్మున ఉంటే వాస్తవాలు అవే బయటకు వస్తాయని అంటున్నారుట. మొత్తానికి విడదల రజనీ ఇపుడు చిక్కుల్లో పడ్డారు.

# నాలుగు లక్షలు వర్సెస్ మూడు వేలు : సోషల్ మీడియాలో పంచ్‌లు

**అమరావతి:** మంత్రి నారా లోకేష్ .. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారన్న పేరుంది. ఆయన ఏ విషయాన్నయినా.. ఎలాంటి మొహమాటం లేకుండా ప్రజలతో పంచుకుంటారు. ఫొటోలు, వీడియోలు, కామెంట్లు ఇలా.. అన్ని విషయాలను ప్రజలకు చేరువ చేస్తారు. ప్రజల నుంచి అభిప్రాయాలు కూడా తీసుకుంటారు. అయితే.. ఇప్పుడు ఇదే సోషల్ మీడియా వేదికగా.. నారా లోకేష్‌కు కొంత వ్యతిరేకత కనిపిస్తోంది. ఆయనను ప్రశ్నిస్తూ.. గత రెండు మూడు రోజులుగా కొందరు పోస్టులు పెడుతున్నారు.4 లక్షలు ఏమయ్యాయి సర్! అంటూ మెజారిటీ ప్రజల నుంచి పోస్టులు ఎదురవుతున్నాయి. కొందరు.. ఇంకెప్పుడు 4 లాక్స్ అని అంటున్నారు. దీనికి కారణం.. ఎన్నికలకు ముందు ఇచ్చిన కీలక హామీ. ఏటా 4 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తామని.. వాటిని భర్తీ చేస్తామని నారా లోకేష్ చెప్పడమే. కానీ, ఇప్పటికి పది మాసాల్లోకి ప్రభుత్వం వచ్చినా.. ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదు. ఒక్క పోస్టు కూడా



ఇవ్వలేదు. ఇది ఒకరకంగా సర్కారుకు కూడా ఇబ్బందిగానే ఉంది.మరోవైపు మెగా డీఎస్సీ ద్వారా.. భర్తీ చేయాలని అనుకున్నా 6 వేల పోస్టులు మాత్రమే ఉన్నాయి. దీనికి కూడా ఇంకా నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఇక, ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ అవుతున్న ఉద్యోగాలు కూడా.. పదుల సంఖ్యలోనే ఉన్నాయి. అంటే.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఏటా నాలుగు లక్షల చొప్పున ఉపాధి, ఉద్యోగాలు ఇచ్చేందుకు.. ప్రభుత్వానికి ఇంకా సమయం పట్టే అవకాశం కనిపిస్తోంది. అంతేకాదు.. మొత్తం ఐదేళ్లు పూర్తయ్యే సరికి 20 లక్షల ఉద్యోగాలు, లేదా ఉపాధి అవకాశాలు కల్పించాల్సి ఉంటుంది.

ఇవన్నీ ఒక ఎత్తయితే.. మరో సమస్య కూడా.. సర్కారును మంత్రి నారా లోకేష్‌ను వెంటాడుతోంది. అదే.. నిరుద్యోగ భృతి. ఉద్యోగం లేదా ఉపాధి వచ్చే వరకు.. రాష్ట్రంలోని నిరుద్యోగులకు నెలకు రూ.3000 చొప్పున ఇస్తామని చంద్రబాబు, నారా లోకేష్ సహా పవన్ కల్యాణ్ హామీలు ఇచ్చారు.కానీ, ఇప్పటి వరకు అసలు నిరుద్యోగులు ఎంత మంది ఉన్నారన్న లెక్కే తీయలేదు. పైగా తాజాగా ప్రకటించిన 2025-26 వార్షిక బడ్జెట్‌లో దీని ప్రస్తావనే చేయలేదు. దీంతో నిరుద్యోగులు.. అటు 4 లక్షలతోపాటు.. ఇటు 3వేల రూపాయల వ్యవహారాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తుండడం ఒకింత ఇబ్బందేనని చెప్పాలి.

# జైలు గోడల మధ్య రగులుతున్న వైసీపీ నేతలు

**విజయవాడ :** విజయవాడ జైలు నుంచి కోర్టుకు వచ్చిన వల్లభనేని వంశీ అడుగులు నిశ్శబ్దంగా నిస్సహాయంగా కనిపించాయి. నిన్నటి వరకు నియోజక వర్గంలో తన మాట వేదంగా చెల్లుబాటు అయ్యేది. ముఖ్యమంత్రి జగన్‌తో సన్నిహితంగా ఉండేవాడు. పార్టీ కోసం, జగన్ కోసం గొంతు చించుకుని మాట్లాడిన రోజులు గుర్తొచ్చాయి. ఇప్పుడు అదే పార్టీ, వైసీపీ నేతలు తనకు బెయిల్ విషయంలో న్యాయ సహాయం చేయడం లేదని.. విడిపి ంచేలా బలమైన ప్రయత్నాలు చేయడం లేదని.. తనను పట్టించుకోవడం లేదన్న ఆవేదన, ఆక్రందన ఆయనలో వినిపిస్తోందని సన్నిహితుల ద్వారా తెలుస్తోంది.రిమాండ్ గడువు ముగిసిన ప్రతిసారీ ఏదో ఒక ఆశ. ఈసారైనా బెయిల్ వస్తుందేమోనని ఎదురుచూడటం. కానీ, కోర్టు మళ్లీ నిరాశపరచడంతో జైల్లో ఉన్న వైసీపీ నేతల్లో సహనం నశిస్తోంది. “ఇన్ని కష్టాల్లో ఉంటే కనీసం ఒక న్యాయవాదిని కూడా పెట్టలేరా?” తన అనుచ రులతో ఆవేదనగా అన్నాడట వంశీ. ఈ మేరకు సోషల్ మీడియాలో వారి బాధ బయటకొచ్చింది.. ఒకప్పుడు తన చుట్టూ తిరిగిన నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని వంశీ బాధపడుతున్నాడట... జగన్ ఒక్కసారి వచ్చి వెళ్లారే తప్ప, ఆ తర్వాత కనీసం పార్టీ నేతలు పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నాడట..మరోవైపు రాజమండ్రి



జైలులో ఉన్న బోరుగడ్డ అనిల్ కుమార్ పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. సోషల్ మీడియాలో తన మాటలతో ప్రత్యర్థులను దుమ్మెత్తిపోసిన అనిల్ ఇప్పుడు తాను చిక్కుల్లో పడ్డాడు. కోర్టు ధిక్కరణ కేసు అతడిని మరింతగా భయపెడుతోంది. రాజమండ్రి జైలు అధికారులకు లొంగిపోవడంలో జరిగిన ఆలస్యాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. “ఇంత చేసింది ఎవరి కోసం? నా కోసమా?” అని తన సన్నిహితులతో వాపోయాడట అనిల్. బలమైన లాయర్లను ఏర్పాటు చేయమని పార్టీని వేడుకున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారని ఆవేదన చెందుతున్నాడట..వల్లభనేని వంశీ, అనిల్ మాత్రమే కష్టాల్లో ఉన్న ఆగ్రహం.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com